





# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190








ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :179 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ బుధవారం- 29 - జూలై- 2026


## టమోటా కిలో రూ.10లోపే..



టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది.

ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

గత ఏడాది రూ.30 పైగా పలికిన ధర

అనంతపురం: టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మిగతా..2లో

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి



హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని..

కానీ ప్రజల్లో హైడ్రాపై విశ్వాసం పెరుగుతోందని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు.

రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు..

హైదరాబాద్, జులై 28 హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మిగతా..2లో

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో 'రైతునేస్తం' కీలక పాత్ర: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




- రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు.

హైదరాబాద్, జులై 28: రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది.

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..

### ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ




వివరాలు 2లో..

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని,

## తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు



- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష
- పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం

హైదరాబాద్: తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మిగతా..2లో

## పదే పదే లీకేజీలు జరుగుతున్నా కేంద్రం చోద్యం చూస్తోంది

### లోక్‌సభలో గౌరవ్ గొగోయ్




- పేపర్ లీక్‌పై లోక్‌సభలో ప్రస్తావించిన కాంగ్రెస్? ఎంపీ గౌరవ్ గొగోయ్
- పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందంటూ వ్యాఖ్య
- లీకేజీ నిందితులకు బెయిల్ ఇచ్చిందని ఆరోపణ

## విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై ఏకే 7 గురిపెట్టాల్సిన పనేముంది?"

### మోదీ సర్కార్‌పై ప్రియాంక గాంధీ ఫైర్?

- చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలి
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉన్నారు
- లోక్‌సభలో ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. విద్యార్థులను పోలీసులు లాఠీలతో కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించారని, ముఖ్యంగా బాలికల వస్త్రాలు లాగి, అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. జరిగిన అక్రమాలపై పోరాడుతున్న యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయోగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. మిగతా..2లో

## యూపీఏ హయాంలో ఎన్నో పేపర్ లీకేజీలు జరిగాయ్?

- లోక్‌సభలో నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చ
- అన్ని పక్షాలు అంగీకరించాయన్న స్పీకర్?


2లో

ఢిల్లీ : నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంగళవారం లోక్?సభ స్పీకర్? ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించిన అన్ని అంశాలపై చర్చకు విపక్షాలు కూడా అంగీకరించాయని అన్నారు. లోక్?సభలో చాలా ముఖ్యమైన బిల్లులపై చర్చ జరగాల్సి ఉందని, కనుక సభ సజావుగా సాగేందుకు సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. చర్చకు అవసరమైతే అదనంగా సమయం కేటాయిస్తామని స్పష్టం చేశారు.

### ఎన్ని గంటలైనా చర్చిద్దాం!

మరోవైపు నీట్ పేపర్ లీక్? అంశంపై ఎన్ని గంటలైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. 6, 8 గంటలు కాదు 10 గంటలైనా చర్చకు సిద్ధమేనని, కానీ సభ సజావుగా సాగడం విపక్షాలకు ఇష్టం ఉండదని పేర్కొన్నారు.

## కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం




- కుప్పంలో రెండో రోజు పర్యటించిన నారా భువనేశ్వరి
- క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ తో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైనం
- కుప్పానికి 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న భువనేశ్వరి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడి
- డీఎస్సీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యాఖ్య

## దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్... ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- దేశంలోనే తొలిసారిగా ప్రెసిషన్ ఆంకాలజీ విధానం ప్రారంభం
- అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అంతర్జాతీయ ఫార్మా, బయోటెక్ దిగ్గజ సంస్థలైన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ విధానాన్ని ప్రారంభించనున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా, అమరావతిలో 'ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ సేవలను అందిస్తారు. దీనివల్ల కేన్సర్ చికిత్సలో కచ్చితమైన, వేగవంతమైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని పేర్కొన్నారు. మిగతా..2లో

## 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం



- ఏపీ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థలో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

ఢిల్లీ, జులై 28: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్... ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

కేవలం వైద్య సేవలే కాకుండా, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం స్థాయి పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ ఒప్పందంతో ఏపీ ఆరోగ్య, పరిశోధన రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..
# ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు

టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో
# 'రైతునేస్తం' కీలక పాత్ర

సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

## విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై
# ఏకే-47 గురిపెట్టాల్సిన పనేముంది?

విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా అని మోదీ సర్కార్‌ను లోక్‌సభలో నిలదీశారు. "విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఏకే 47 ప్రయోగించాల్సిన అవసరం ఏంటి?విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా ప్రభుత్వమే దీనికి జవాబు ఇవ్వాలి. విద్యార్థులపై గన్స్? ఎక్కుపెట్టాలని ఎవరు ఆదేశించారు ప్రధాని మోదీనా, హోంమంత్రి అమిత్ షానా ఎవరు ఈ విధంగా ఆదేశించారని దేశమంతా ప్రశ్నిస్తోంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ కాదు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. దేశ యువత అంటే మీకు ఎందుకంత భయం. ప్రజల గొంతును అణిచివేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి

ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### విద్యార్థుల నిరసన కేంద్రానికి చెంపపెట్టు..

నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం (ఏఐసీసీ) నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు- ఆగస్టు 3న హాజరవ్వాలని ఆదేశం

### కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షుడు బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడి

ఢిల్లీ : సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నియంత్రణపై చర్చించేందుకు, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ప్రధాన సామాజిక మాధ్యమాల ప్రతినిధులకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది. వీరితో పాటు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మీవత్), హోం శాఖల అధికారులను ఆగస్టు 3న హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడించారు. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణులు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా పరిరక్షిస్తారు? ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తారు? అనే దానిపై వివరించడానికి మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్), గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ ప్రతినిధులకు ప్యానెల్ సమన్లు ఇచ్చిందని తెలిపారు. "2026 ఆగస్టు 3వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఐటీ, కమ్యూనికేషన్ పార్లమెంటరీ కమిటీ మెటా (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్), , స్నాప్‌చాట్, గూగుల్ సంస్థలను పిలిపించింది. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణ ప్రజలు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా కాపాడతారు? ఈ కంపెనీలు ప్రభుత్వ ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తాయి? ఈ అంశాలపై సంస్థల ప్రతినిధులను ప్రశ్నిస్తాం." నిశికాంత్ దూబే ఎక్స్‌లో పేర్కొన్నారు. "'సామాజిక- డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, వాటి నియంత్రణ' అనే అంశంపై ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవత్), హోం శాఖ, సామాజిక, డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) ప్రతినిధుల వివరణ ఇస్తారు." అని నోటీసుల్లో పేర్కొన్నారు.

మెటాకు కేంద్రం నోటీసులు

మంగళవారం మెటాకు సంబంధించిన ఒక ఘటన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పరీక్షా పత్రాల లీక్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ చేసిన వీడియోను ఫేస్‌బుక్ నుంచి కొద్దిసేపు తొలగించి ఆ తర్వాత పునరుద్ధరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి మెటాసంస్థ క్షమాపణలు చెప్పింది. మోదీ వీడియోను ఉద్దేశపూర్వకంగా లేక కంటెంట్ పాలసీ కారణంగానో తొలగించలేదని,

# కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో తన పర్యటనను రెండో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని, టీఎన్ఎస్ఎఫ్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారిపై మహిళల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఏర్పాటు చేసిన స్విమ్స్ ప్రతినిధులను అభినందించారు. ముందస్తు జాగ్రత్తలు, చైతన్యం




ద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి మహిళలను కాపాడవచ్చని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా తలసీమియా వ్యాధిగ్రస్త పిల్లలకు ఉచితంగా సురక్షితమైన రక్తాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని భువనేశ్వరి అన్నారు. గతంలో ఇక్కడి నుంచి ఉపాధి కోసం యువత కర్ణాటకకు వలస వెళ్లేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతుందని భరోసా ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఒకేసారి కుప్పానికి 30 పరిశ్రమలు తీసుకువచ్చారని, వీటి ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. డీఎస్సీ నిర్వహణపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కుప్పం ప్రజలు తనను ఎంతో ఆదరిస్తున్నారని, వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం

మొదటి పేజి తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని అన్నారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ


వెరైటీ రైస్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# యూపీఏ హయాంలో ఎన్నో పేపర్ లీకేజీలు జరిగాయ్?

మొదటి పేజి తరువాయి



"నేను కాంగ్రెస్?, సమాజ్?వాదీ పార్టీ, డీఎంకే, ఎన్?సీపీ సహా వివిధ పార్టీల నేతలతో మాట్లాడాను. షెడ్యూల్ చేసిన 6 గంటల చర్చను మరో 2 గంటలు పొడిగించి 8 గంటలు చేయడానికి అందరూ అంగీకరించారు. మరింత సమయం కావాలంటే చర్చను ఇంకా పొడిగించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. విపక్షాలు కోరుకుంటే 10 గంటలపాటు చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం."

**కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి**

### అక్రమార్కులకు కఠిన శిక్షలు

ఇకపై పేపర్ లీకేజీలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించేందుకు "పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026" బిల్లు తీసుకొచ్చామని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్? పేర్కొన్నారు. దోషులకు జైలు శిక్షను 10 ఏళ్లకు పెంచామని, లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.1 కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచామని చెప్పారు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక ఫాస్ట్? ట్రాక్? కోర్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత బిల్లు చట్టమైతే సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. పరీక్ష పేపర్ లీకేజీలు అరికట్టేందుకు నందన్ నిలేకని ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంతకు ముందు యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఎంట్రన్స్? పరీక్షలు, ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయని జితేంద్ర సింగ్ గుర్తుచేశారు. 2009, 2011లో ఎన్నో పేపర్ లీక్స్, 2010లో యూపీలో బీఈడీ పేపర్ లీక్?, 2012లో ఎయిమ్స్ ఎంట్రన్స్ పేపర్ లీక్, తమిళనాడులో పీఎస్సీ పేపర్ లీక్? జరిగాయి. క్రమంగా ఇవి వ్యవస్థీకృత నేరాలుగా మారాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లో కొన్ని ప్రయత్నాలు జరిగాయని, కానీ అవి ఎందుకు ఫలించలేదో ఆనాటి పాలకులే చెప్పాలని జితేంద్ర సింగ్ అన్నారు. ప్రస్తుతం ఎన్?డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్? బిల్లు అనేది విద్యార్థులు, యువత పట్ల మోదీ సర్కార్?కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇది భారత పార్లమెంట్ చరిత్రలోనే నిలిచిపోతుందని అన్నారు. ఉమ్మడి పరీక్ష విధానాన్ని (కామన్ టెస్టింగ్ సిస్టమ్) ఏర్పాటు చేయడానికి గతంలో జరిగిన ప్రయత్నాలను కూడా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రస్తావించారు. 2017లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. "చరిత్రను పరిశీలిస్తే 1992లో మొదటిసారి ఉమ్మడి పరీక్ష కోసం సిఫార్సు చేయడం జరిగింది. 2010లో యూపీఏ పాలనలో ఒక కమిటీ ఏర్పాటు అయ్యింది. కానీ ఆ పని మధ్యలోనే నిలిచిపోయింది. అలా నిలిచిపోయిన పనిని పూర్తి చేసినందుకు మీరు ప్రధాని మోదీని, ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి" అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

# పదే పదే లీకేజీలు జరుగుతున్నా కేంద్రం చోద్యం చూస్తోంది

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : లీకేజీ కేసుల విచారణలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని, అనేక లీకేజీ కేసుల్లోని నిందితులకు ప్రభుత్వం బెయిలిచ్చిందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. నీట్ లీకేజీతో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రధాని కనీసం స్పందించలేదని, ఇప్పుడు టాస్క్‌ఫోర్స్ వేశామంటూ ప్రధాని చెప్పడం పట్ల ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండేళ్ల క్రితం కూడా నిపుణుల కమిటీ వేశారని, దానిపై ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే మళ్లీ లీకేజీ జరిగేది కాదు కదా అని మండిపడ్డారు. రెండేళ్ల క్రితం పబ్లిక్ ఎగ్జామినేషన్స్-యాక్ట్ 2024 పేరుతో బిల్లును తీసుకువచ్చిందని, ఆ సమయంలో బిల్లు ప్రవేశపెడుతూ, ఇదొక చరిత్రాత్మక అడుగని, ఇకపై ప్రశ్న పత్రాల లీకేజీలు జరగవని ప్రభుత్వం పేర్కొందని గొగోయ్? గుర్తుచేశారు. అంతేకాదు, ఈ ఆ బిల్లులో కఠినమైన నిబంధనలను పొందుపర్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని దుయ్యబట్టారు. పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందని వ్యాఖ్యానించారు. విద్యను కూడా ఓట్లు సంపాదించే మార్గంగా ఎన్‌డీఏ సర్కారు భావిస్తోందని గొగోయ్ ఆరోపించారు. లోక్‌సభలో యాంటీ- పేపర్ లీక్‌బిల్లుపై చర్చలో గౌరవ్ గొగోయ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026పై గొగోయ్ మాట్లాడారు. "దేశంలో జరిగిన పేపర్ లీకేజీల కారణంగా 21 మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఏ మంత్రి హయాంలో అయితే 21



మంది అమాయక పిల్లలు ప్రాణాలు కోల్పోయారో, ఆయన తన పదవికి రాజీనామా చేసి నిన్న పార్లమెంట్‌కు తిరిగి వచ్చినప్పుడు అధికార పక్ష సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అదేదో పాకిస్థాన్‌పై యుద్ధం గెలిచి తిరిగి వచ్చిన వీరుడిలా ఆయనకు స్వాగతం పలికారు. క్యాబినెట్ సమావేశంలో పేపర్-సెట్టింగ్, సాల్వింగ్, టెస్టింగ్ సెంటర్ మాఫియా వంటి వాటిని ఎలా నిర్మూలించాలి అనే దానిపై సమగ్రంగా చర్చించడానికి బదులుగా, ప్రధానమంత్రి మోదీ కేవలం ఇన్‌స్టాగ్రామ్‌పై ఎక్కువ దృష్టి పెట్టమని తన కేబినెట్ మంత్రులను ప్రోత్సహిస్తున్నారు."- గౌరవ్ గొగోయ్, కాంగ్రెస్ ఎంపీ

### 'ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారికే వర్సిటీ పదవులు'

ఇక, పదే పదే జరుగుతున్న పేపర్ లీకేజీ ఘటనలపై గౌరవ్ గొగోయ్? తీవ్రంగా మండిపడ్డారు. తరచూ లీకేజీలు జరుగుతున్నా ఎన్‌టీఏ ఛైర్మన్‌ను ఎందుకు తొలగించలేదని ఆయన ప్రశ్నించారు. "ఎన్?టీఏ ఛైర్మన్ గతంలో మధ్యప్రదేశ్ పీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నారు. అంతకుముందు, ఎంపీపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఒక విషయం ఆలోచిస్తే, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే వర్సిటీ పదవుల్లో నియమిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లోకి తీసుకుంటున్నారు" అని గొగోయ్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

'విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా భయపడలేదు'

మరోవైపు, దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఘర్షణల్లో యువకుడు భగత్‌సింగ్ పోరాట పటిమ చూపాడని, తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా వెరువలేదని గొగోయ్? పేర్కొన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా యువ శక్తి కదం తొక్కిందని తెలిపారు. పోరాట స్ఫూర్తి చాటిన విద్యార్థి లోకానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. అయితే, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల పోరాటానికి ఎందరో మద్దతిచ్చారని, మరికొందరు విద్యార్థులకు ఆహారం, ఆశ్రయం ఇచ్చారని పేర్కొన్నారు. కానీ, విద్యార్థులపై ప్రభుత్వం మాత్రం అమానవీయంగా ప్రవర్తించిందని గొగోయ్ విమర్శించారు. విద్యార్థుల తలలపై, మర్మాంగాలపై పోలీసులు కొట్టారని, వారిని అలా చేయమని ఎవరు ఆదేశించారని గొగోయ్ ప్రశ్నించారు. మొత్తానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ల మేరకే ఈ బిల్లులో శిక్షలు పెంచారని ఆయన పేర్కొన్నారు.

# టమోటా కిలో రూ.10లోపే..

మొదటి పేజి తరువాయి

సీజన్ ప్రారంభంలోనే పరిస్థితులు తలకిందులు కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోకి పడిపోయారు. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించలేదని కన్నీరుపెడుతున్నారు. కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోందని వాపోతున్నారు. చేసేదిలేక పంటను తోటలోనే వదిలేయడం, లేదంటే రోడ్లపక్క పారబోసే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి.

### ఆదిలోనే పతనమైన ధరలు

ఉమ్మడి జిల్లాలో కొన్నేళ్లుగా టమోటా సాగు బాగా పెరిగింది. సాధారణంగా సీజన్ ప్రారంభంలో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. దీంతో రైతులు ముందస్తుగా పంట సాగు చేస్తున్నారు. మే, జూన్‌లో ఎండలతో ప్రతికూల పరిస్థితులు ఉన్నా మొక్కలు నాటి సంరక్షించుకుంటున్నారు. దీని వల్ల సీజన్ ప్రారంభంలోనే పంట మార్కెట్‌కు తరలిస్తే మంచి గిట్టుబాటు ఉంటుందని రైతులు భావిస్తున్నారు. కానీ ఈసారి పరిస్థితి తల్లకిందులయింది. దిగుబడి బాగా ఉన్నా.. ధరల పతనంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండలాల్లో ఎక్కువగా సాగు చేశారు.

### నాడు కలకల.. నేడు వెలవెల

గత ఏడాది సీజన్ ప్రారంభంలో కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో గరిష్ట ధరలు రూ.30 నుంచి రూ.40 మధ్య పలికాయి. 15 కిలో బాక్సుకు రూ.450 నుంచి రూ.600 వరకు లభించింది. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు ఈసారి ముందస్తుగానే పంట సాగు చేశారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో ధరలు లేకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రస్తుతం కిలో గరిష్ట ధర రూ.10 నుంచి రూ.12మధ్య ఊగిసలాడుతోంది.

### తగ్గిన ఎగుమతులు

ధరలు పతనానికి ఎగుమతులు మందగించడమే ప్రధాన కారణమని వ్యాపార వర్గాలు అంటున్నా యి. ఉమ్మడి జిల్లాలో సుమారు 23వేల హెక్టార్లలో టమోటా సాగులో ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20శాతం కోత ద శలో ఉందంటున్నారు. పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో కాయలు మార్కెట్ పెద్ద ఎత్తు న వస్తున్నాయి. అనంతపురం కక్కలపల్లి ప్రైవేట్ మార్కెట్‌కు రోజుకు మూడువేల టన్నులకు పైగానే కాయలు వస్తున్నాయి. కళ్యాణదుర్గం మార్కెట్‌కు కూడా బాగానే వస్తున్నాయి. ఎగుమతులు లేకపోవడం ధరలు లేకపోవడానికి కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. కోలారు, మదనపల్లి, కలికిరి మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి.



### పారబోస్తున్న రైతులు

టమోటాకు ధరలు లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రైతులు పంటను పారబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చుచేస్తున్నారు. కట్టెల మీద సాగుకు మరో రూ.50వేలు అదనంగా అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలతో కనీసం పెట్టుబడుల్లో సగం కూడా రావడం గగనమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరలు లేకపోవడంతో కొంతమంది పంటను తోటల్లోనే వదిలేస్తున్నారు. మరి కొందరు పశువుల మేతకు, రోడ్లపై పారబోస్తున్న ఘటనలు ఇటీవల కళ్యాణదుర్గం, కదిరి ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి.

### మంచిరేటు వస్తుందనుకున్నా..

రెండు ఎకరాల్లో పంట సాగు చేశా. ప్రస్తుతం ఐదో కటింగ్ పడింది. 265 బాక్సులు అయ్యాయి. 15 కిలోల బాక్సు రూ.170తో అమ్ముడుపోయాయి. సీజన్ మొదట్లో మంచి రేటు ఉంటుందని ముందస్తుగానే సాగు చేశా. ముందుసారి ఈ సమయంలో ధరలు బాగా పలికాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. కనీసం బాక్సు రూ.250పైనే పలికితేనే పెట్టుబడులు దక్కుతాయి. ఈ రేట్లతో పెట్టుబడులు ఎల్లడం కష్టమే.

చిన్న వీరనారాయణ, రైతు, వేపకుంట, కనగానపల్లి మండలం

### రూ. 300పైగా పలికితేనే గిట్టుబాటు

మూడు ఎకరాల్లో పంట సాగు చేశా. ఎకరానికి రూ.లక్షపైగా పెట్టుబడులు పెట్టాను. ముందుసారి ఈ సయమంలో మంచి రేట్లు పలికాయి. గతంలో మాదిరిగానే రేట్లు ఉంటాయని ముందుగా పెట్టాను. అనుకున్నట్లు జరగలేదు. ఇప్పుడు రెండో కటింగ్ పడింది. 190 బాక్సులు అయ్యాయి. 160 బాక్సులు రూ.140తో..మిగిలినవి, రూ.80తో అమ్ముడుపోయాయి. ముందుముందు ధర వస్తుందేమోనని ఎదురుచూస్తున్నా. కనీసం బాక్సు రూ.300 పలికితేనే లాభం ఉంటుంది. ఖర్చుల రూపంలో రూ.100 పోయినా..మిగులులో పెట్టుబడులు పోనూ కాస్త లాభం చేకూరే వీలుంటుంది.

వీరాంజనేయులు, రైతు, పీటీఆర్ పల్లి, కళ్యాణదుర్గం మండలం

### పెట్టుబడి కూడా చేతికిరాదు

మూడు ఎకరాల్లో టమోటా పంట సాగుచేశాను. సుమారు రూ. 3 లక్షల వరకు పెట్టుబడుల ఖర్చు వచ్చింది. 16 కిలోల టమోటా బాక్స్ మొన్నటివరకు రూ. 200 ధర ఉండేది. ఇప్పుడు చాలా తగ్గిపోయింది. ధరలు ఇలాగే ఉంటే పెట్టిన పెట్టుబడుల ఖర్చు కూడా చేతికి అందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నాం. టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

# రోడ్లపై సంచరించే పశువులతో ప్రమాదాలు అరికట్టాలి

మేయర్‌కు విద్యార్థి సంఘాల వినతిపత్రం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మంచిర్యాల, జూలై 28:** మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో రహదారులపై సంచరిస్తున్న పశువుల కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం మేయర్ ధరణి మధుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ మాట్లాడుతూ, నగరంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో యజమానులు నిర్లక్ష్యంగా పశువులను రోడ్లపై వదిలివేయడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా రహదారులపైకి వచ్చే పశువుల కారణంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ తీవ్ర గాయాల పాలవుతున్నారని, కొన్నిసార్లు ప్రాణనష్టం కూడా సంభవిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై సంచరించే పశువులను గుర్తించి ప్రత్యేక గోశాలలు లేదా నిర్దేశిత ప్రదేశాలకు తరలించాలని, నిర్లక్ష్యంగా పశువులను రోడ్లపై వదిలే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్‌ను కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ, సామాజిక కార్యకర్త రంటెంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోటె శ్రీశైలం

యాచారం తహసిల్దార్ తో సమావేశం

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్ అయ్యప్ప



**యాచారం.** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ అమలు చేసిన నేపథ్యంలో యాచారం మండలంలో వివిధ గ్రామములో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యక్రమం పూర్వగతిపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోటే శ్రీశైలం యాచారం తాసిల్దార్ అయ్యప్పతో మంగళవారం సమీక్షించారు. ఓటు హక్కు చాలా కీలకమైనదని అన్నారు. ఎస్ఆర్ఐ ఫారమును బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటు హక్కును ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాశం జయప్రకాష్, తక్కల్లపల్లి సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి, కోరే జగదీష్ రావు, గౌరిగే హరికిషన్, నాయిని శ్రీకాంత్ ,కంబాలపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవాడ మట్టవాడ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా నాగవెల్లి రాజు



**వరంగల్ జిల్లా ఇంచార్జ్ జూలై 28** : కొత్తవాడ మట్టవాడ మాంధాత నాయి బ్రాహ్మణ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా/ఎన్నికల ద్వారా ఎన్నుకు న్నారు. ఈ ఎన్నికలలో సంఘం అధ్యక్షుడిగా నాగవెల్లి రాజు విజయం సాధించారు.

**నూతన కార్యవర్గం వివరాలు:**

**అధ్యక్షుడు:** నాగవెల్లి రాజు

**ఉపాధ్యక్షులు:** కొత్తపల్లి కృష్ణ, సూత్రపు శీను

**ప్రధాన కార్యదర్శి:** చెన్న శ్రీనివాస్,సహాయ ప్రధాన కార్యదర్శి: చెన్న క్రాంతి

**కోశాధికారి:** అన్నందాస్ వెంకటేశ్వర్లు సహాయ కోశాధికారి: కొత్తగట్టు హరీష్,ప్రచార కార్యదర్శి: కుమ్మరికుంట లక్ష్మణ్

**గౌరవ బాధ్యతలు & సలహాదారులు:**

**గౌరవ అధ్యక్షులు:** కొడపాక రాజేందర్,మేడిపల్లి భిక్షపతి

**గౌరవ సలహాదారులు:** సమ్మెట శ్యామ్‌సుందర్, కొత్తపల్లి వెంకటయ్య, నాగవెల్లి రాములు, చెన్న వెంకటేశ్వర్లు,రెండేళ్ల పదవీ కాలం:నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల కాలపరిమితి పాటు బాధ్యతల్లో కొనసాగుతుందనితెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు సంఘ సభ్యులందరికీ మనస్ఫూర్తి గా కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికై ఎల్ల వేళలా అండగా ఉంటూ తమవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ బస్టాండ్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ట్రాఫిక్ పోలీసులు, డిఆర్ఎఫ్ (DRF) సిబ్బంది సంయుక్త చర్యలు

రోడ్లపై ప్రకటన బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 28** : హనుమకొండ బస్టాండ్ ప్రధాన రహదారిపై వాహనదారులు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు, డిఆర్ఎఫ్ (DRF) సిబ్బంది సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హన్మకొండ బస్టాండ్ పరిధిలోని ప్రధాన రహదారి నుంచి శ్రీ బాలాంజనేయస్వామి ఆలయం వరకు రహదారికి ఇరువైపులా వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులు, విద్యుత్ స్తంభాల కు వేలాడదీసిన ఫ్లెక్సీలను సిబ్బంది తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. రహదారులు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు: సీఐ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూహనుమకొండ బస్టాండ్ ప్రాంతం నిత్యం వేలాది మంది ప్రయాణికు లు, వాహనాలరాకపోకలతో అత్యంత రద్దీగా ఉండే కూడలి అని పేర్కొన్నారు.

**ప్రమాదాలకు ఆస్కారం:** రహదారులను ఆక్రమిస్తూ బోర్డులు పెట్టడం వల్ల ట్రాఫిక్‌కు విఘాతం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

**వ్యాపారులకు హెచ్చరిక:** షాపుల ముందు వస్తువులు ఉంచినా, రహదారులను ఆక్రమించి ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసినా చట్టపరం గా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రజా సౌకర్యాన్ని, సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు, స్థానికులు ట్రాఫిక్ పోలీసుల కు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందం పాల్గొంది.

# కళ్లకు నల్లగంతలతో బీఆర్ఎస్ నిరసన బెల్లంపల్లి అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విమర్శలు”





**బెల్లంపల్లి ప్రతినిధి బెల్లంపల్లి, జూలై 28:** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నాయకత్వంలో కళ్లకు నల్లగంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బాధ్యతలు చేపట్టి సుమారు 31 నెలలు గడిచినా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ.100 కోట్ల నిధుల పనులనే పేర్లు మార్చి కొనసాగించారని, కొత్త అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని, గతంలో జర్నలిస్టులకు కేటాయించిన భూములు కూడా ఆక్రమణలకు గురయ్యాయని పేర్కొన్నారు. అలాగే అన్ని అభివృద్ధి పనుల్లో కమిషన్లు, అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని రహదారులు గుంతలమయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మండలి (ఫుడ్ ప్రాసెసింగ్ జోన్) ఇప్పటికీ ప్రారంభం కాలేదని అన్నారు. బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణి ఇండ్లకు శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు కాక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి సారించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే శిబిర కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు అవసరమైతే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పెండింగ్ రహదారుల పనులు త్వరగా పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సీఆర్ఐఎఫ్ నిధుల మంజూరుకు విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 28** : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను వేగవంతంగా నిర్మించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని వారు మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకువినతిపత్రం సమర్పించారు.

**కీలక విజ్ఞప్తులు & ప్రతిపాదనలు:**

**కరుణాపురం ఎల్కతుర్తి రోడ్డు విస్తరణ:**

హనుమకొండ జిల్లా కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల,నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్, దేవునూర్, సోమదేవరపల్లి, దామెర మీదుగా ఎల్కతుర్తి వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాలని కోరారు. ఈ మార్గం NH-163, NH-563 జాతీయ రహదారులను అనుసంధానిస్తుందని, హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధిపేట వెళ్లే వాహనాలకు బైపాస్‌గా ఉపయోగపడుతుందని వివరించారు.

**NH-163 సర్వీస్ రోడ్ల అనుసంధానం:**

యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (NH-163) విస్తరణలో భాగంగా నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్న పెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల లింకు లను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూసేకరణ పూర్తయినందున తక్షణమే పనులు ప్రారంభించాలని కోరారు.

CRIF (2025--26) నిధుల మంజూరు:

కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన నర్సంపేట-నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు.

**సానుకూల స్పందన:**

వరంగల్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరా లను దృష్టిలో ఉంచుకుని తాము సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలం గా స్పందించారని, పనుల ఆమోదానికి హామీ ఇచ్చారని ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



# నేడే భద్రకాళి అమ్మవారి ‘శాకంభరీ’ విశ్వరూప దర్శనం

వైభవంగా 14వ రోజు నవరాత్రోత్సవాలు.. ‘ముద్రా’, ‘జ్వాలామాలినీ’ అలంకారాల్లో అమ్మవారు

ఆలయానికి 11 క్వింటాళ్ల కూరగాయలు విరాళం

బుధవారం ఉదయం 9 గంటల నుంచే సర్వదర్శనాలు: ఈఓ రామల సునీత





**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 28 :** మహానగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య 14వ రోజుకు చేరు కున్నాయి. మంగళవారం ఉదయం నిత్యాహ్నికం అనంతరం తిథి మండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ని అనుసరిస్తూ అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని ‘ముద్రా’ గాను, షోడశీ క్రమములో జ్ఞానశక్తి ని ‘జ్వాలామాలినీ’ గాను అలంకరించి ప్రత్యేక పూజలు, ఆరాధనలు నిర్వహించారు. భక్తుల కోరిన కోరికలను నెరవేర్చి అమితమైన సంతోషాన్ని ప్రసాదించే శక్తిగా అమ్మవారి ని ‘ముద్రా’ అని శాస్త్రాలు కీర్తించాయని అర్చకులు తెలిపారు.

**11 క్వింటాళ్ల కూరగాయల సమర్పణ:**

మహబూబాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ జి.కె. రెడ్డి మరియు సమితి సభ్యులు సుమారు 11 క్వింటాళ్ల కూరగాయలను అమ్మవారి శాకంభరీ అలంకారం నిమిత్తం ఆలయకార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీమతి రామల సునీతకు అందజేశారు.

**బుధవారం ముఖ్య సమాచారం & దర్శన వేళలు:**

తెల్లవారుజామున 3:00 గంటల నుండి ఉదయం 9:00 గంటల వరకు (సుమారు 6 గంటల పాటు) అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకంభరీ అలంకారం జరగనుంది. ఈ సమయం లో భక్తులకు అమ్మవారి దర్శనం ఉండదు.

**విశ్వరూప దర్శనం ప్రారంభం:** ఉదయం 09:00 గంటల నుండి రాత్రి వరకు భక్తులకు శ్రీ భద్రకాళి అమ్మవారి ‘శాకంభరీ విశ్వరూప దర్శనం’ లభిస్తుంది.క్యూలైన్లు: భక్తుల సౌకర్యార్థం సర్వదర్శనంతో పాటు విశిష్ట దర్శనం, అతిశీఘ్ర దర్శనం, ధర్మదర్శనం క్యూలైన్లను యథావిధిగా అందుబాటులో ఉంచారు.

**ఏర్పాట్లు:** నవరాత్రులలో ముగింపు ఘట్టమైన విశ్వరూప దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, ప్రభుత్వ శాఖల సమన్వయంతో భద్రత మరియు ఇతర సౌకర్యాల ను కట్టుదిట్టం చేసినట్లు ఈఓ రామల సునీత తెలిపారు.

# వరంగల్ ఉత్పత్తుల ఎగుమతికి కేంద్రం చర్యలు

పార్లమెంట్‌లో ప్రశ్న లేవనెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

‘ఎక్స్‌పోర్ట్ హబ్స్’గా వరంగల్ టెక్స్‌టైల్స్, తివాచీలు, మామిడి:

కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద

రూ. 25,060 కోట్లతో

ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్ అమలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 28** : వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తెచ్చి, ఎగుమతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. చేనేత, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ రంగాల ఎగుమ తిదారులకు అందిస్తున్న ఆర్థిక సహాయం, నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెటింగ్ మద్దతుపై ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

**లోక్‌సభలో కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం:**



ఎంపీ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ ఉత్పత్తులకు ఎగుమతుల పరంగా అపారమైన అవకాశాలు ఉన్నాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

**ఎగుమతి ఉత్పత్తుల గుర్తింపు:**

‘డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్’ కార్యక్రమంలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల నుంచి టెక్స్‌టైల్స్, చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్కజొన్నలను ప్రధాన ఎగుమతి ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు.

**రూ. 25,060 కోట్లతో ప్రమోషన్ మిషన్:**

దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ. 25,060 కోట్ల వ్యయంతో ‘ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్’ అమలు చేస్తున్నామని వివరించారు.

**ఎగుమతిదారులకు మద్దతు:**

ఈ మిషన్ ద్వారా వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలతో పాటు నాణ్యతా ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, గ్లోబల్ మార్కెట్ యాక్సెస్‌లో ఎగుమతి దారులకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచ మార్కెట్‌లో వరంగల్ బ్రాండ్ నిలబెడతాం: ఎంపీ కడియం కావ్య “వరంగల్ రైతులు, చేనేత కార్మికులు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్‌లో సముచిత స్థానం కల్పించడమే నా ప్రధాన లక్ష్యం. జిల్లా ప్రత్యేక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు పార్లమెంట్ వేదికగా నిరంతరం శ్రమిస్తాను.” డాక్టర్ కడియం కావ్య, వరంగల్ ఎంపీ

# ఒడిసి పడితేనే జలసిరి సర్పంచ్

నీలం ఝాన్సీ రమేష్




**యాచారం** మండల పరిధిలో తాడిపర్తి గ్రామములో సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో విపి జి రామ్ జి లసిరుల పంట కుంటల పనులపై అవగాహన కల్పించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ఎంపీ ఓ శ్రీలత పాల్గొని మాట్లాడారు. వర్షపు నీటిని నిలువ చేయడం, బోర్లు కొలవడం త్రాగునీరు నీటి వనరుల సమిష్టిగా లభించడం ద్వారా భూగర్భ జిల్లాలు పెరుగుతాయని ఆమె అన్నారు. భూగర్భ జల వృద్ధి పై , చెరువులు పునరుద్ధరణ, నీటి సంరక్షణ కార్యక్రమాలను జలసిరులుగా అభివృద్ధి చేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముప్పిడి రమేష్ ,వార్డు సభ్యులు ధార దశరథ, హనుమండ్ల యాదమ్మ, ఆడాల సుశీల, నీలం లక్ష్మమ్మ, అనుగోడ శ్రీశైలం, మహమ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

### పొగతాగని వారిలో 'నోటి క్యాన్సర్'

## కారణాలను విశ్లేషిస్తున్న నిపుణులు!

నోటి క్యాన్సర్ కు ఎన్నో కారకాలు  అవగాహన, చికిత్స ముఖ్యం



సాధారణంగా నోటి క్యాన్సర్ అనగానే అందరికీ మొదటగా గుర్తొచ్చేది ధూమపానం. పొగాకు వాడకం దీనికి ప్రధాన కారణం అయినప్పటికీ, ధూమపానం చేయని వారికి కూడా నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పొగాకు నమలడం, మితిమీరిన మద్యపానం, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, నోటి పరిశుభ్రత సరిగ్గా లేకపోవడం, అనారోగ్యకరమైన జీవనశైలి, కొన్ని రకాల పర్యావరణ ప్రభావాల వల్ల ధూమపానం చేయని వారు కూడా ఈ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీని గురించి ముందుగానే అవగాహన కలిగి ఉండటం వల్ల వ్యాధిని ముందుగా గుర్తించి, సకాలంలో చికిత్స పొందవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో నోటి క్యాన్సర్ కు కారణాలు, లక్షణాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం! పొగాకు ఏ రూపంలో తీసుకున్న ప్రమాదకరమే : సిగరెట్లు, బీడీలు తాగడం కంటే పొగాకు లేదా గుట్కా నమలడం తక్కువ ప్రమాదకరమని అనుకోవడం పెద్ద పొరపాటు. ఈ క్రమంలో నమిలే పొగాకు వల్ల నోటి కణజాలాలు క్యాన్సర్ కు కారణమయ్యే రసాయనాల బారిన పడతాయంటున్నారు నిపుణులు. అందువల్ల, పొగాకు ఏ రూపంలో తీసుకున్నా నోటిలోని కణాలు దెబ్బతింటాయని చెబుతున్నారు. కాబట్టి, అన్ని రకాల పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటే ఆరోగ్యానికి మంచిదట.

### నోటి పూత తగ్గకపోతే జాగ్రత్త :

నోటిలో వచ్చిన పుండు లేదా పూత కొన్ని వారాలైన తగ్గకుండా ఉంటే లేదా అది మాటిమాటికీ వస్తూ రక్తం కారడం, నొప్పి వంటి సమస్యలు ఉంటే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలామంది ఇది ఒత్తిడి, కారం ఎక్కువగా తినడం లేదా అనుకోకుండా నోరు కొరుక్కోవడం వల్ల ఇలా జరుగుతుంటుందని భావిస్తారు. కానీ, సాధారణంగా వచ్చే పుండ్లు తగ్గిపోతాయి. కానీ, ఎక్కువ రోజులు తగ్గకుండా ఉండే డాక్టర్ ను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

### తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు :

నోటి లోపల అసాధారణమైన తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు రావడం, చర్మం మందంగా మారడం లేదా నోటి లోపలి రంగు మారడం వంటివి క్యాన్సర్ ముందస్తు లక్షణాలు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, క్రమం తప్పకుండా నోటిని పరిశీలించుకోవడం, తరచూ డాక్టర్ ను సంప్రదించడం వల్ల ఇలాంటి మార్పులను ముందే గుర్తించవచ్చని సూచిస్తున్నారు.

### గొంతు మారడం, మింగడంలో ఇబ్బంది :

ఆహారం మింగడంలో ఇబ్బంది, గొంతులో నిరంతరం అసౌకర్యం, బొంగురుపోవడం, నోటిలో తిమ్మిరి లేదా దవడ కదపడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఎక్కువ రోజులు ఉంటే తప్పకుండా పరీక్ష చేయించుకోవాలంటున్నారు నిపుణులు. ఇలాంటి సమస్యలకు సొంత వైద్యం చేసుకోకూడదని హెచ్చరిస్తున్నారు. హ్యూమన్ పాపిల్లోమా వైరస్  సాధారణంగా గర్భాశయ క్యాన్సర్ కు కారణమవుతుందని అందరికీ తెలుసు. కానీ, ఈ వైరస్ లోని కొన్ని ప్రమాదకరమైన రకాలు నోరు, గొంతు క్యాన్సర్ కు కూడా కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. దీని నుంచి అవగాహన పెంచుకోవడం, సకాలంలో వ్యాక్సిన్ తీసుకోవడం, సురక్షితమైన పద్ధతులు పాటించడం వల్ల ఈ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొంటున్నారు.

### జీవనశైలి మార్పులు ముఖ్యం :


క్యాన్సర్ రాకుండా ఉండాలంటే కేవలం పొగాకు మానడమే సరిపోదంటున్నారు నిపుణులు. నోటి పరిశుభ్రతను పాటించడం, మద్యపానాన్ని పరిమితం చేయడం, సమతులాహారం తీసుకోవడం, శారీరకంగా చురుగ్గా ఉండటం, పంటి సమస్యలు ఉంటే వెంటనే చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. తాము ఆరోగ్యంగా ఉన్నామని లేదా ఎలాంటి అలవాట్లు లేవనే కారణంతో ఇలాంటి లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయవద్దట.

### పరిశోధన మూలాలు :

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

### జీవితంలో సాధ్యం కానిది ఏదీ లేదు..!

## మ్యాథ్స్ ప్రొఫెసర్ నేర్పిన విజయ పాఠం



ఇది నా వల్ల కాదు.. అనే భయమే చాలా సందర్భాల్లో మన విజయానికి అతిపెద్ద అడ్డంకి. నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు. రన్నింగ్ ట్రాక్‌పై ఒక విద్యార్థికి మ్యాథ్స్ ప్రొఫెసర్ నేర్పిన జీవిత పాఠం ఇదే.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే ఈ స్ఫూర్తిదాయక కథను మస్ట్‌గా చదివేయండి..మీ దోస్తులకు షేర్ చేయండి.  నా వల్ల కాదు..ఇది అసాధ్యం.. నేను చేయలేను.. అనే మాటలు మనలో చాలామంది నిత్యం ఉపయోగించే పదాలు. కానీ నిజంగా అసాధ్యం అనేది ఉంటుందా? లేక మన భయమే దాన్ని అసాధ్యంగా కనిపించేలా చేస్తుందా? ఒక విద్యార్థి జీవితంలో జరిగిన చిన్న సంఘటన ఈ ప్రశ్నకు అద్భుతమైన సమాధానం చెబుతుంది.  ఒక విద్యార్థి ఇంటర్ ముగించుకుని కాలేజీలో చేరాడు. డిగ్రీలో అయితే చేరాడుకానీ.. మ్యాథ్స్ సబ్జెక్ట్ అంటే అతనికి విపరీతమైన భయం. గణితం గురించి ఆలోచించినా ఆందోళన చెందేవాడు. తాను మ్యాథ్స్‌లో పాస్ కాలేననే భయం అతనిలో బలంగా ఉండేది. అలాంటి సమయంలో అతనికి ఒక అనుభవజ్ఞుడైన మ్యాథ్స్ ప్రొఫెసర్ ఆ విద్యార్థికి ఓ వరంలా దొరికారు. విద్యార్థుల బలహీనతలను బలాలుగా మార్చడంలో నేర్పరిగా ఆయనకు మంచి పేరుంది. కానీ ఆశ్చర్యకరంగా ఆయన మొదటి రోజే మ్యాథ్స్ పాఠాలు మొదలుపెట్టలేదు. బదులుగా విద్యార్థిని కాలేజీ ప్లే గ్రౌండ్‌కు తీసుకెళ్లారు. రన్నింగ్ ట్రాక్‌పై మొదలైన అసలు పాఠం ప్రొఫెసర్ ఆ విద్యార్థిని హర్డిల్స్ ఉన్న రన్నింగ్ ట్రాక్‌పై పరిగెత్తమన్నారు. మొదటి ప్రయత్నంలోనే ఒక అడ్డంకిని దాటబోయి బ్యాలెన్స్ కోల్పోయి కింద పడిపోయాడు. ప్రొఫెసర్ ఏమీ అనలేదు.. మరుసటి రోజు మళ్లీ అదే సాధన చేయించారు. ఇలా కొన్ని రోజుల పాటు ప్రతిరోజూ ప్రాక్టీస్ కొనసాగింది. ఐదో రోజు వచ్చేసరికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మొదట భయపెట్టిన ప్రతి హర్డిల్‌ను ఎంతో సులభంగా దాటుకుంటూ ఆ విద్యార్థి పరుగును విజయవంతంగా పూర్తి చేశాడు.దుష్టులతో వాదనలు వద్దు... దూరంగా ఉండటమే తెలివి! ప్రొఫెసర్ అడిగిన ఒక్క ప్రశ్న పరుగు పూర్తయ్యాక ప్రొఫెసర్ చిరునవ్వుతో ఆ విద్యార్థిని  మొదటి రోజు ఎందుకు పడిపోయావు? అని అడిగారు. భయపడ్డాను సార్.. నాకు అలవాటు లేదని ఆ విద్యార్థి చెప్పాడు. అప్పుడు ప్రొఫసర్ మరో ప్రశ్న అడిగారు మరి ఈరోజు ఎలా సాధించగలిగావు?.. దానికి ఇప్పుడు ఆ అడ్డంకులు అంత పెద్దవిగా కనిపించడం లేదు. నిరంతర సాధన చేస్తే ఏ పనినైనా చేయగలననే నమ్మకం వచ్చిందని విద్యార్థి సమాధానం ఇచ్చాడు. అప్పుడు ప్రొఫెసర్ అసలు విషయాన్ని చెప్పారు. రన్నింగ్ ట్రాక్‌లో అడ్డంకులను ఎలా అధిగమించావో, అలాగే మ్యాథ్స్‌లో కూడా సాధన చేస్తే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించగలవు. భయం కాదుడ ప్రాక్టీసే విజయానికి నిజమైన మార్గం అని చెప్పారు. ఆ ఒక్క పాఠంతో విద్యార్థి గణితం మీదున్న భయాన్ని పూర్తిగా జయించాడు. జీవితానికి వర్తించే గొప్ప సందేశం ఈ కథలోని అసలు సందేశం ఒక్కటే. మనం కొన్ని పనులు మొదలు పెట్టకముందే అది అసాధ్యమని ర్ణయించేస్తాం. కానీ ఆ పని ప్రారంభించి, ప్రతిరోజూ కొద్దికొద్దిగా సాధన చేస్తే అదే పని ఒకరోజు చాలా సులభంగా అనిపిస్తుంది. 'నా వల్ల కాదు..' అనే ఆలోచనే మన ఎదుగుదలకు అడ్డంకి. 'ఒక్కసారి ప్రయత్నిద్దాం..' అనే ఆలోచనతో ప్రయత్నిస్తే విజయం మనకు మరింత దగ్గరవుతుంది. మన జీవితంలో కూడా ఇలాంటివే ఎన్నో ఉదాహరణలు అనుభవంలో చూసే ఉంటాం. అంటే మన సామర్థ్యం మనం ఊహించిన దానికంటే చాలా ఎక్కువ. పరిస్థితులు వచ్చినప్పుడు మనలోని అసలైన శక్తి బయటపడుతుంది. జీవితంలో అసాధ్యం అనేది చాలా సందర్భాల్లో నిజమైన అడ్డంకి కాదు. అది మన మనసులో ఏర్పడిన భయం మాత్రమే.

# అది పన్నీర్ కాదు... ప్రాణాలను బలితీసే విషం...!

**కీసరలో కల్తీ పన్నీర్ తయారీ కేంద్రంపై ఎస్ఓటీ మెరుపు దాడులు.. టన్ను మేర నాసిరకం పన్నీర్ స్వాధీనం**











హైదరాబాద్ / దిక్సూచి : ప్రజలు రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటున్న పన్నీర్ అసలైనదేనా..? లేక ప్రాణాలకు ముప్పు తెచ్చే కల్తీ పదార్థమా..? అనే అనుమానాలకు బలం చేకూరే ఘటన కీసరలో వెలుగుచూసింది. కీసర పరిసర ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న కల్తీ పన్నీర్ తయారీ కేంద్రంపై ఎస్‌ఓటీ అధికారులు నిర్వహించిన మెరుపు దాడుల్లో సుమారు 1000 కిలోల నాసిరకం పన్నీర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఆహార భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అధిక లాభాల కోసం కొందరు అక్రమార్కులు నాణ్యత లేని ముడి పదార్థాలు, అనుమానాస్పద రసాయనాలతో పన్నీర్ తయారు చేసి నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ప్రజలు నమ్మకంతో కొనుగోలు చేస్తున్న ఆహార పదార్థాలే ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంత భారీ స్థాయిలో కల్తీ పన్నీర్ తయారీ జరుగుతున్నా సంబంధిత శాఖలు ముందుగానే గుర్తించలేకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తరచూ ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ కల్తీ మాఫియా మాత్రం ఎలాంటి భయం లేకుండా దందా కొనసాగిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. దాడులు జరిగిన తర్వాత కేసులు నమోదు చేయడం, కొద్దిరోజులు హడావుడి చేయడం మినహా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే ఇలాంటి నేరాలను సాధారణ కేసులుగా కాకుండా అత్యంత తీవ్రమైన నేరాలుగా పరిగణించి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, రవాణాలో పాల్గొనే వారితో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించే వాహనాలను కూడా దీర్ఘకాలం స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ మాఫియాకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడుతున్నారు. కీసరలో బయటపడిన ఈ ఘటన ఒక్క ప్రాంతానికే పరిమితం కాదని, రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి కల్తీ కేంద్రాలు ఉండే అవకాశం ఉందని ప్రజలు అనుమానిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టి కల్తీ ఆహార మాఫియాను పూర్తిగా నిర్మూలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసు శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళలు తప్పక తినాల్సిన పండు 'ఇది'  ఆరోగ్యానికే కాదు అందానికి మంచిదట!



**పనస పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్న నిపుణులు! – మరీ ఎక్కువగా తినకూడదని సూచన!**

తియ్యటి రుచి, సువాసనలతో మెప్పించే పనస పండు అంటే ఇష్టం లేనివారు ఎవరుంటారు చెప్పండి. బంగారువర్ణంలో నిగనిగలాడే ఈ పండును అలా తింటుంటే ఆ ఫీల్ వేరే లెవల్ . కేవలం పండుగా ఉన్నప్పుడు మాత్రమే కాకుండా ఇటీవల కాలంలో పచ్చి పనస ముక్కలతో కూరలు, బిర్యానీలు కూడా చేస్తున్నారు. ఇక ఏ కాలంలోనైనా వాడుకునేలా పొడి, డీహైడ్రేట్ చేసిన ముక్కలూ దొరుకుతున్నాయి. పండిన తొనలతో చేసిన చిప్స్, జామ్, తాండ్రలూ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అయితే పనస పండు రుచిలోనే కాదు ఆరోగ్యాన్ని అందించడంలో కూడా నెంబర్ వన్ అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మహిళలు తప్పక తినాల్సిన వాటిల్లో ఇదీ ఒకటని చెబుతున్నారు. ఇందులోని విటమిన్లు, పీచు, ఇతర పోషకాలు ఆరోగ్యానికి అన్ని విధాలా మేలు చేస్తాయంటున్నారు. మరి, పనస పండు వల్ల కలిగే బెనిఫిట్స్ ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

### హార్మోన్లు సమతులంగా :

బాగా పండిన పనసలోని పోషకాలు హార్మోన్ల సమన్వయానికి దోహదపడతాయంటున్నారు నిపుణులు. ్రాజూతో బాధపడుతున్నవాళ్లకీ, మెనోపాజ్ లో ఉన్నవాళ్లకీ ఈ పండు ఎంతో మేలు చేస్తుందని సూచిస్తున్నారు.

### సంతాన భాగ్యానికి :

ప్రస్తుతం చాలా మంది సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఈ పండు తింటే అలాంటి వారికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇందులోని ఫోలేట్ సంతానోత్పత్తి సామర్థ్యానికి తోడ్పడుతుందని వివరిస్తున్నారు. గర్భం కోసం ప్రయత్నిస్తోన్న మహిళలకు ఇందులోని ఫోలేట్, ఐరన్ లు కీలకమైన పోషకాలు అని చెబుతున్నారు. ఇక ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా ప్రత్యుత్పత్తి అవయవాలను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు ఇన్ఫెక్షన్లనీ అడ్డుకుంటాయని వివరిస్తున్నారు. అయితే, మంచిది కదా అని ఎక్కువగా తినకూడదని.. తగిన మోతాదులో తీసుకుంటేనే మంచిదంటున్నారు. ముఖ్యంగా, గర్భిణీలు తగుపాళ్లలో తీసుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. అలర్జీ, డయాబెటిస్, జీర్ణశక్తి సరిగ్గా లేనివాళ్లు డాక్టర్ల సలహా, సూచనలతో తినాలట.

### చర్మం, జుట్టు ఆరోగ్యంగా :

తీరికలేని పనులు, ఒత్తిడి, కాలుష్యం రకరకాల కారణాల వల్ల.. పురుషులతో పోలిస్తే మహిళల్లో చర్మం త్వరగా ముడతలు పడుతుంది. అలాంటివారు ఈ పండు తింటే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి, ముడతలను తగ్గిస్తాయని చెబుతున్నారు. పనస పండులోని సహజ పోషకాలు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శిరోజాల కుదుళ్లకు పోషకాలు అందేలా చేస్తాయని.. దీంతో జుట్టు రాలడం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. పనస పండు ముడతలను తగ్గించడానికి సహాయపడుతుందని పేర్కొంది. దీనిని తినడం వల్ల కాంతివంతమైన, మచ్చలేని చర్మం లభిస్తుందని తెలిపింది.

### ఇతర ప్రయోజనాలు :

ఈ పండు కేవలం మహిళలకు మాత్రమే కాకుండా మిగిలిన వారికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని పోషకాలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వివరిస్తున్నారు. అవేంటంటే..

### గుండె :

పనసపండులో మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయని.. ఇవి రెండూ గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన ఖనిజాలు అని నిపుణులు చెబుతున్నారు. పొటాషియం రక్తనాళాలను సడలించి గుండె వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుందంటున్నారు. పనసపండులో అధిక రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతం, ఎముకల క్షీణత వంటి వివిధ వ్యాధులను తగ్గించే సామర్థ్యం ఉన్న క్రియాశీల సమ్మేళనాలు ఉన్నాయని  పేర్కొంది. ఇది కండరాలు, నాడీ పనితీరును మెరుగుపరచగలదు, రక్తంలో హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గిస్తుందని తెలిపింది.

### బరువు అదుపులో :


పనసలోని ఫైబర్ జీర్ణశక్తిని పెంచి కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఈ ఫైబర్ వల్ల పొట్ట నిండినట్లుగా అనిపిస్తుందని చెబుతున్నారు. తద్వారా ఇతర స్నాక్స్ మీదకి మనసు మళ్లదట. తద్వారా బరువుని నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు. పైగా ఇందులోని చక్కెరలు నీరసం రాకుండా రోజంతా శక్తి స్థాయిలు స్థిరంగా ఉండేలా చేస్తాయని పేర్కొంటున్నారు. పచ్చి పనస కూడా మేలు చేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండే పచ్చి పనసను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### ఎముకలు దృఢంగా :

పనస పండులోని మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలన్నీ ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు సాయపడతాయని  పేర్కొంది.  ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# పుట్టుకతో వచ్చే నాడి లోపాలకు చెక్  సరికొత్త రూపంలో విటమిన్ 'టీ'!

**బిడ్డ నాడికి తేనీటి ఔషధం – టీలో ఫోలిక్ యాసిడ్, విటమిన్ 12 కలిపి గర్భిణీలకు అందించాలని చీూమీా నిపుణుల బృందం సూచన!**



మన దేశంలో అత్యంత ఆదరణ పొందిన పానీయం ప్రజారోగ్య సాధనంగా మారనుందా? నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిపుణుల బృందం సూచన అమలైతే ఇది నిజం కానుంది. శిశువుల్లో పుట్టుకతోనే తలెత్తే నాడీ సంబంధ లోపాల నివారణకు టీలో విటమిన్లు దీ9(ఫోలిక్ యాసిడ్), దీ12 కలిపి కాబోయే అమ్మలకు అందించాలని ఈ బృందం సిఫారసు చేస్తోంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. భారత్ లో ఏటా లక్షకు పైగా మంది శిశువులు నాడీ లోపాలతో పుడుతున్నారని నివేదికల అంచనా. వీరిలో కొందరు తల్లి కడుపులోనే చనిపోయి పుడుతుంటారు. ఇంకొందరు పుట్టిన తర్వాత చనిపోవడం లేదా వైకల్యంతో జీవిస్తుంటారు. అయితే, కేవలం 20% మంది మాత్రమే శస్త్రచికిత్సతో కుదురుకునే అవకాశం ఉందట. మిగిలిన వారు ఎన్నో ఇబ్బందులకు గురవుతుంటారు. వీరి చికిత్స కుటుంబాలకు ఆర్థిక భారంగా మారుతుంది. అయితే,  నిపుణుల బృందం ఈ సమస్య నివారణకు వినూత్న పరిష్కార మార్గాన్ని చూపించింది. టీ పొడికి విటమిన్లు  కలిపి గర్భధారణకు ముందే మహిళలకు అందించాలని పేర్కొంటుంది.  (ఇండియా)లో ప్రచురితమైన్ర నివేదికలో దీన్ని వివరించారు. ముందే తీసుకోవడం మంచిదట!: గర్భధారణ జరిగిన తొలి 28 రోజుల్లో న్యూరల్ ట్యూబ్ ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే మెదడు, వెన్నుపాముగా మారుతుందంటున్నారు. ఒకవేళ గర్భధారణ నిర్ధారణ అయ్యే సరికే న్యూరల్ ట్యూబ్ లో లోపాలు మొదలైతే వాటిని సరిదిద్దడం అసాధ్యమని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నాడీ లోపాలను విటమిన్ దీ9 గణనీయంగా తగ్గిస్తుందట. కాబట్టి, గర్భధారణకు ప్రయత్నించటానికి ముందే మహిళలు దీన్ని తీసుకోవటం మంచిదని సూచిస్తున్నారు. పొగతాగని వారిలో 'నోటి క్యాన్సర్' – కారణాలను విశ్లేషిస్తున్న నిపుణులు!  ఇంత కీలకమైన విటమిన్ దీ9ను నిత్యాహార పదార్థాల్లో కలిపితే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు నిపుణులు. అదే, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో గోధుమ పిండిలో విటమిన్  కలపటం తప్పనిసరి చేశారట. అయితే, మనదేశంలో ఇది పెద్ద సవాలు. వేర్వేరు చోట్ల వేర్వేరు పదార్థాలు తింటుంటారు. ఉత్తరాదిలో గోధుమలు తింటే, తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో బియ్యం ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మరికొన్ని చోట్ల చిరుధాన్యాలు వాడుతుంటారు. అందువల్ల, మహిళలు ఎక్కువగా తీసుకునే ఒక్క పదార్థాన్ని గుర్తించడం కష్టంగా మారిందట. ఈ క్రమంలోనే టీ తెరపైకి వచ్చింది. దీంతో అన్ని ప్రాంతాల్లో తాగే టీ పొడిలో విటమిన్ పంపిణీకి తేయాకు సరైన వాహకంగా గుర్తించారు నిపుణులు. పిల్లల్ని కనే వయసులో ఉన్న మహిళలకు టీతో పోషకాలను కలిపి ఇస్తే వారికి బాగా అందుతుందని చెబుతున్నారు. పైగా తేయాకును కేంద్రీకృతంగా ప్రాసెస్ చేయొచ్చట. దేశ వ్యాప్తంగా పంపిణీ చేయొచ్చు. దీనికి పెద్దగా ఖర్చు కూడా కాదు. మూడు నెలల పాటు ఈ విటమిన్లతో కూడిన తేయాకును ఇవ్వటానికి ఒకరికి రూ. 18 ఖర్చు అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మాత్రలు కొనుక్కోవటంతో పోలిస్తే ఇది చవకేనని తెలియ జేస్తున్నారు. అక్కడ పరిశోధన కూడా: ఈ నేపథ్యంలోనే కొన్నేళ్లుగా అసోం, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఇందులో భాగంగా 18–30 ఏళ్ల మహిళలను ఎంచుకొని 2 గ్రాముల టీ పొడికి 1 మిల్లీగ్రామ్  చొప్పున విటమిన్లు కలిపిన టీ తాగమని సూచించారు. మామూలు టీ తాగిన వారితో పోలిస్తే వీరి రక్తంలో దీ9, దీ12 మోతాదులు గణనీయంగా మెరుగైనట్లు గుర్తించారు. మన దేశంలో విటమిన్  లోపంతో చాలా మంది బాధపడుతున్నారు. ఇది సాధారణంగా మాంసాహారంతో ఎక్కువ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కానీ, మన దగ్గర శాకాహారుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండడం, తగినంత ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల సంతానాన్ని కనే వయసులో ఉన్న మహిళల్లో విటమిన్  లోపం ఎక్కువగా ఉంటున్నట్టు చీూమీా నివేదిక పేర్కొంటోంది. విటమిన్ దీ9ను ఉత్తేజితం చేసే ఎంజైమ్ లకు కో ఫ్యాక్టర్  గా  కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, రక్తహీనతనూ నివారిస్తుందని చెబుతున్నారు. అందుకే ఒక్క విటమిన్  మాత్రమే కాకుండా  నూ జోడించటం మంచిదని సూచిస్తున్నారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815